


# తాయి మాయి

పంజాల జగన్నాథం

**నాయిన్నను ఎప్పుడు జూసినా చిర్రు బుర్రుల్తోనే కనపడెతోడు. శాంతంగా ఎప్పుడుంటడో...కోపం ఎప్పుడత్తదో తెల్వక పోయేది. గప్పుడిదప్పుడే శాంతం. ఇంట్లోల్ల మీద అయినదానికి, కాని దానికీ ఎప్పుడూ ఒర్రుతూనే ఉంటడు. సుట్టు పక్కలోల్లు, వాడకట్టోల్లు, ఇంకెవరన్నా పొరుగూరోల్లు వత్తే... ఇగ ఎక్కడ లేని ఓపిగ్గ మాట్లాడేటోడు.. ఇగురం జెప్పెటోడు. ఇకమతులు జెప్పెటోడు.**

ఇంగ ఇంట్ల ఏపని జేయాల్నన్నా అతని హుకుం గావాలె. చీమ గూడ కదలొద్దూ. కొట్టంల గుంజు పాతాలన్నా...పెరట్ల మొక్కనాటాలన్నా...కూరగాయ చెట్లకు పాదు జేయాలన్నా...గోడకు మొల గొట్టాలన్నా అతని హుకుం ఉండాలె. అతనిష్టపర్‌కారమే జెరుగాలె. ఏదన్న తేడా అచ్చిందనుకో... ఇంగ జూసుకో గాదినం నాయిన్న లొల్లికి వశంగాకపోయేడిది.

తనకు దప్ప ఎవ్వలకు ఏమీ తెల్వదనే ఇమాకత్ ఉండేది. నాయిన్నలో తనకు ఎవ్వలు ఎదులు జెప్పద్దూ! తన మాటే గెలువాలనే జిద్దు. మా యింట్ల ఎవ్వలం ఏ పనిససంత్రంగా జేయకపోదుం. హమ్మయ్య...! రికాం దొరికింది అనుకొని బయం లేకుండా నాలుగుమాటలు మాట్లాడక పోయేడిది. ఇంట్ల నాయన్నుంటే తేల్‌ఖానా లెక్కుండేది. రోజూ ఏదీ మిశతోటి ఒర్రుతూనే ఉండెటోడు. ఆయినె ఎన్నడన్న పనిమీద టౌనుకు పోయిండను కో...గాదినం ఇంట్ల అందరికి పంజరం నుంచి వదిలిన చిలుక కున్నంత హాయిగుండేది. గానాడు అమ్మ తెనుగు లచ్చవ్వకు జొన్నలు పోసి మిరుపకాయ బజ్జీలుకొనుక్కచ్చి మాకు తినిపించేది. గవ్వంటే మా అమ్మకు చానా యిష్టం.

అమ్మ ఎడ్డిబాగుల్ది. నాయిన్న కోపగొండోడు. అతనితోటి అమ్మ చానా అవస్థ పడేది. అమ్మ పరిస్థితిని తల్సుకున్నపుడల్లా నాకు చాలా బాధేశేది. ఎండకాలం నాయిన్న టౌనుకు పోయిండని నేను సోపతిగాల్ల తోటి బాయిలకు ఈత గొట్ట బోయిన. పొద్దుగాల బోయిన్నంటే మాపటీలి పన్నటికి పొద్దు వంగేదాకా బాయిల్లే దోస్తుల్తోటి ఈత గొట్టుకుంటనే ఉన్న. తర్వాత చింత చెట్ల కింద నీడపట్టుకు గోటీ లాగకున్నం. యెతిమినాన్‌గా సాయంత్రం ఇంటికచ్చేసరికి 'యముని' లెక్క నాయిన్న కనపడ్డడు. 'రానీ వాని సంగతి చెప్తా...' అన్నట్లు ఉగ్రనరిసింహుడై ఉన్నడు. ఇంగ జూసుకో గారోజు నా తంపు ఇమానం మోగింది. చెప్పు దీసుకొని ఈపుమీద, చెంపలమీద ఎక్కడ పడితేగక్కడ ఒర్రంగ గొట్టిండు. పెయ్యంత దద్దులచ్చినయి. గప్పుడనిపించింది కరీంనగర్ పోతున్నా అని జెప్పి...పోయినట్టు జేసెటోడు. ఊరవతలిదాకా పోయి మమ్మల్ని పరీక్షించటానికి అన్నట్లు వాపస చ్చెటోడు.

నాయిన్నకు ముక్కుమీదనే కోపం. ఇంట్ల ఎప్పుడు కొపం తోటి తైతక్కలాడే నాయిన్న చుట్టు పక్కలోల్లందరికి దేవునసోంటోడు. వాడకట్టోల్ల యిండ్లల్ల లొల్లియిందనుకో...గీకులం, గాకులం అని చూడకుండ గవాండ్ల ఇండ్లల్లకు వోయి సమిజాయించెటోడు. ఇనకపోతే గాల్ల గడ్డం బట్టుకొని మంచీ, చెడు ఇడమరిసి చెప్పెటోడు కడుపుల తలకాయ బెట్టి బతిమాలేటోడు. గట్ల కుటుంబాలల్ల జరిగేతకురార్లను తశ్వజేసేటోడు. గసోంటోడు ఏ దునియల కనబడుతడు.

నేను ఏడో తరగతి చెదివేటపుడు సోపతిగాల్లందరు కరీంనగర్ టౌనుకు వోయి యన్టీగాని సినిమా "లవకుశ" చూడాలనుకున్నరు. నాకు సుత వాళ్ళ తోటి వోయి సూడాలనిపించింది. నాయిన్నకు తెలిస్తే అద్దంటడు. అమ్మ నాయిన్నకు తెల్వకుంట నన్ను సోపతిగాల్లతోటి పంపించింది. సినిమా జూసినం. బస్టాండ్ల పడుకున్నం. మబ్బుల లేసి నడుసుకుంట మా ఊరికి బయలుదేరినం. రాంగ నడక మీది రాయల్, పిలాతీ, చార్మినార్ సిక్లెట్ డబ్బాలు ఏరుకున్న పత్తాలు ఆడుకోడానికి. ఇంటికచ్చేసరికి అమ్మ ఏడుసుకుట కూకుంది. సినిమాకు వాన్నెట్లు పంపించినవ్ గా పోరగాండ్ల తోటి అని అమ్మను ఇరుగగట్టిండట నా మూలంగ అమ్మ ఎంత పుల్లెందల పడ్డదనుకున్నరు. నేను పాపపోన్ని అనిపిస్తది. నాయిన్నను చూడంగనే నాకు గజగజ వణుకుడు వెట్టింది. లాగుల ఉచ్చవడ్డది. నన్ను

గూడ ఇయ్యరమయ్యర ఉతికిండు. పెయ్యంత వాత లుచ్చినయి. చెంపలు బూరెల్కె ఉబ్బినయి. అమ్మన యితే అట్టట్టిదానికి అరగోస పెట్టెటోడు. మల్లేం పత్తా యించుకున్నాడో యేమో... ఆదివారం నాడు సవారి కచ్చురం కట్టిచ్చి మమ్ముల్నందరిని కరీంనగర్‌కు తీసుకపోయిండు. అప్పుడు టౌన్ల సొచ్చేటప్పుడు 'కాన్‌చీటి' ఆటానా కట్టినం కనే కచ్చురాన్ని పోని చ్చేది. మా అందరికి హోటల్ల పూరి తినిపించిండు. 'లవకుశ' సినిమా చూపిచ్చిండు. 'ఫస్ట్ షో' అయి నంక గారాత్రే మా ఊరికి బయిలెల్లినం. గప్పట్లగా 'లవకుశ' సినిమా యాడాది నడిసింది. సుట్టపక్కల ఊళ్ళోళ్ళుగా సినమాను తీర్థం లెక్కవోయి చూసింద్రు.

నాయిన్న వేరేటోల్ల తోటి ఎటు వోనిచ్చెటోడు గాదు. అతనికి నచ్చనోళ్ళు ఎవలన్నో యింటికత్తే కండ్లు చిమచిమనేటివి. వాళ్ళ మీద దుమదుమలాడె టోడు. నాయిన్న నాతోటి అనేది మనది మోతెబరి కుటుంబం అలగా జనం తోటి సోపతి చెయ్యద్దని..! అతినిలో కొంత జమిందారీలక్షణాలు కనబడేటియి.

ఇక తిండి విషయంలనైతే ఐతారం, సోమారం అనకుండ ఎప్పుడు వడితే అప్పుడు మ్యాక మాంసం, చాపలు, గుడ్లు తెచ్చేటోడు. కొన్ని కోయించెటోడు, పూరేల్లు, కంజులు,గొర్రెంకలు, బుడుబుంగలు అరొక్కపిట్టల్ని తెనుగోల్ల దగ్గర పట్టు కచ్చి...వాటిని కోయించి పోతం చేయించి, వండించి మాకు తినిపించెటోడు. నీసులేకుండా నాయిన్న బుక్కెత్తెటోడుగాకుండె. అతని కాయిషే అల గుండేది. మక్కగటుక, మీగడ పెరుగు, మామిడి కాయ తొక్కు...జుర్రుకుంటు తినేది. అరటిపండ్లు, అంగూర్లు, సంత్రాలు కర్బూజపండు మా కొరకు కరీంనగర్ నుండి తెచ్చెటోడు.

ఓ రోజు ఏమ్మైందంటే మాది చిన్న పల్లెటూరు. రాత్రి కడుపు నొయ్యవట్టింది. కడుపు గలగలమంది. పొద్దుకి పండుకోంగ మిరపకాయ బజ్జీలు తిన్నట్టు గప్పుడు యాదికచ్చింది. టార్చిలైట్ పట్టుకొని ఇంటె నకకు పాయకానాకు వోయిన. ఒక పెద్ద బొంద తోడి దాని మీద పెద్ద సలప తీసి దానికి గుండ్రంగ పొక్క తొలిచేది. గది ఊళ్ళల్ల మోతెబరోళ్ళ పాయకానా. ఎక్కువగ గసోంటియి దొరల, రెడ్లల్ల ఇండ్లల్ల ఉండే టియి. పాయకానా పొక్కల లైటుగొట్టిన. లైటు పుసు క్కున జారి అందుల వడ్డది తింగిరి బుచ్చిగాని ఏశాలు గాపోతే మరేంటిది. వణుకుంటూనే పడు కున్న, నిద్రవడితే ఒట్టు. తెల్లారింది. నా పని మూడిందనుకున్న ఈపు ఇమానం మోతే అను కున్నా. నాయిన్నకు తెల్వనే తెలిశింది. అంతే! నాయిన్న నన్ను పొట్టు, పొట్టు గొట్టిండు.

ఎండకాలం తాతిళ్ళు అచ్చినయి. ఏసంగి వరికో తలు జరుగుతున్నయి. వాగొడ్డునానుకుని మా పొలం ఉండె, ఆపక్కనే మామిడి తోట మాకు ఉండేది. పొలం వరి గోసిండు. తొట్ల కుప్ప వెట్టిండుని రాతినికి పాలేర్లతోటి సంబురంగ కుప్పకా వలివోయిన. గప్పుడు తొమ్మిదోది చదువుతున్న కుప్పకాడా పడుకున్నం. గోరుకోలు గుంకి మూల సుక్క వొడిచింది. ఏదో చప్పుడైనట్టు ఒక్కసారిగా తెలి వైంది. చుట్టూ చిమ్మ చీకటి. వాగు మీదినుంచి వచ్చే గాలిమోత. ఆగాలికి మామిడి ఆకుల గలగలచ ప్పుడు. చెవులు ఇక్కరించి యిన్న. ఎక్కన్నుంచో గాజుల గలగల చప్పుడు...కడుపుల బుగులు సొచ్చింది. దుప్పటి నిండ కప్పుకొన్న ఓపక్క అన్న, ఇంకోపక్క పాలేరు పోశడు పండుకున్నారు. మెల్లంగ పోశన్ని పిలిశిన. సంగతి జెప్పిన. "గదేంలేదు. నీ ఆలాపన సిన్నసారణ! కొండగట్టు అంజున్నను తలు సుకుంట పడుకో!" అని పోశడు గూడ నా దగ్గరికి జరిగి పడుకున్నడు, భయపడకుండ ఉండుటానికి. ఎట్లనో ఎదిరి చూడంగ....చూడంగ తెల్లారె చుక్క వొడిచింది. మొగులు మీద అక్కడక్కడ చుక్కలు మినుకు మినుకు మని మెరుస్తున్నయి. తెల్లారెగట్ల పోశడు, అన్న అల్లం ఏసి బంతి గొడుతండ్రు. గప్పుడు పోశడు చెప్పిండు. "పట్నం గౌండ్లోల్లు ఈదులుగీయ ఇక్కడికి అచ్చిండ్రనీ...గీ మామిండ్ల ల్లనే గుడిశెలేసుకొని నివాసమున్నరనీ... ఆ గుడిశల్ల ఓ బాలింత చచ్చి పోయిందనీ...గా పీనుగని గీవాగ్గ డ్డనే బొందవెట్టిండ్రనీగా బాలింతనే దయ్యమయి రాతిరిపూట చప్పుడు జేసుకుంట తిరుగుతుందనీ!"


"గీ సంగతి నాతిరి సెపితేనువ్వు జడుసుకుంట వని సెప్పలే". అని పోశడు చెప్పే వరకు నాకు నిజంగనే ఏదో బుగులనిపించింది. ఇప్పుడు గవ్వన్ని యాదికచ్చి నవ్వత్తంది. గిప్పటికి ఊళ్ళల్ల గసోంటి మూఢనమ్మకాలున్నయి. వీటిని కొందరు పనిగట్టు కొని కాపాడుతుండ్రు. చదువు కుంటే గివన్ని పొత యనిపించింది.


ఏం జరిగిందో తెల్వదిగనీ ఓపారి నాయిన్న రంకె లేసుకుంట మా నాయనమ్మను కొట్ట కొట్ట పోయిండు. నాకు చిర్రుమంది. నేనడ్డంపోయిన గంతే గాదెబ్బ నాకు వడ్డది. నేను ఆయన్ని ఎదిరించి న్నని మనుసుల వెట్టుకున్నడు. వీడునన్ను ఎదిరించె టోడయిండాని అనుకున్నడు. బస్! ఇంగ నాతోటి వారం రోజులు మాటలు బందువెట్టిండు. ఏదో కొంపలంటుకున్నట్టు. ఉత్తుత్త దానికే ఊ. అంటే ఆ. అంటే అందరి మీద లొల్లి వెట్టిండు. నాయిన్న నిజంగ గా వారం దినాలు కల్లు దాగినిప్పుదొక్కిన కోతోలె జేశిండు. ఆఖిరికి కాళ్ళు మొక్కితప్పయింద న్నంక గప్పుడు ఆయినె కోపం చల్లారింది. ఏం పత్తా యించుకొన్నాడో ఏమోగనీ "బిడ్డానువ్వడ్డం రాక పోతే మా అవ్వను గొట్టి శానా పెద్ద తప్పు జేసినోడి నైదును" అని పంచెతోటి కండ్ల నీళ్ళు తుడుచుకు న్నడు. నాయిన్న తన తప్పుతాను తెలసుకు న్నందుకు నాకు సంతోషమైంది. నాయన్న మొండి మనిషి కోపగొండి. అయినా అతనిలో మంచితన ముందనిపించింది.

అదొకపీడకల. యాదికత్తే పెయ్యంతా భయంతోటి వణకుతది. సల్ల చెమటలు పుడుతయి. మనసంతా ఎట్లనో అవుతది. విషజరం అచ్చిఅమ్మ హఠాత్తుగ చచ్చిపోయింది. మామంచి ఏదో శక్తి అమ్మను తప్పదీసినట్టయింది. నాయిన్న ఒంటరోడ యిండు. గిప్పుడు అతనికి డాబుదర్పం లేదు. రెక్కలు దెగిన పచ్చిలెక్క అయ్యిండు. బెంగటీలిన పిలగాని లెక్కయిండు. పిల్లకూన లెక్క తిరుగు తుండె. ఇల్లంతా బావురుమంది. అమ్మవిలువ ఏందో గప్పుడు అందరికి తెలిశింది. అమ్మపోయినంక దిక్కూ మొక్కు తెలియక నాయిన్న పిచ్చోణి లెక్క అయ్యిండు. గప్పటి దాకా నాయిన్నకు మాకు దగ్గరి తనమే లేదు.అతను అందరిని కసురుకునేటోడు మేము ఆయన్ని పెద్దపులిని లెక్క జూసినట్టు జూశేది. గజగజ వణుక్కుంటు దూరముండేది. గసోంటోడు ఏమంట అమ్మ చచ్చిపోయిందో నన్ను, తమ్ముల్ని దగ్గరకు తీసుకుని బావురుమని ఏడ్చిండు. అసలు ఆయనకు అమ్మపోయే దాకా దుఃఖం అంటే ఎట్లుంటదో తెల్వదు. అమ్మపోయినంక మేమే అతని లోకయినం.

ఓ రోజు మా తాత చెర్లకు చాపలు వట్టవో యిండు. నన్ను తనతోటి గడ్డ మీద చాపలు ఏరడా నికి తీసుకపోయిండు. నన్ను మాతాత, ఐడారు వీకు అనే నిక్‌నేమ్‌తోటి మజాక్ చేసెటోడు. తాతముస లోడే గని చాపలు బలేవట్టెటోడు. తాత చెర్లమునిగి కొర్రమట్టులు, గురిజెలు, పాములసోంటి పాపెర్లు వట్టి గడ్డ మీదికి ఇసిరెటోడు. నేను గవ్వీటిని వట్టి బుట్టల ఏసెటోన్ని. ఒగోపారి పాపెరనుకొని నీరుగ ట్టెను వట్టి ఇసిరిండు. గసోంటి మొనగాడు మా తాత. కాలువల పొంటి ఎండ్రికాయలు సుత వట్టె టోడు.

మా తాతకు ఇద్దరు పెండ్లాలు. అతను చిన్న పెండ్లాం దగ్గర ఉండేటోడు. మానాయిన్న పెద్ద





## ప్రజల కోసమే

‘‘నా దృష్టిలో క్లాస్, మాస్ ప్రేక్షకులంటూ లేరు. మంచి సినిమా చెత్తసినిమా అనేవి మాత్రమే వున్నాయి. అయితే సినిమాల ద్వారా సందేశం అందుతుందనే విషయాన్ని నేను నమ్మను. సినిమా ఒక వినోదం మాత్రమే. ఎవరికిష్టమైన సినిమాలు వాళ్ళు చూస్తారు. ఏ కళైనా ప్రజల కోసమే. సినిమాలు తీసి రీళ్ళను బాక్సుల్లో ఎవరూ పెట్టుకోరు. ప్రజలు మెచ్చిన సినిమా బతుకుతుంది. నచ్చనిది చచ్చిపోతుంది’’ అంటోంది సోనాలి కులకర్ణి. ఆమె నటనకి అవార్డులొస్తున్నాయి కానీ, పెద్దగా పేరు రావడం లేదు. కమర్షియల్ సినిమాలో నటిస్తేనే తప్ప పేరు రాదని అంటోంది. ఒమర్ షరీఫ్‌తో కలిసి ఒక ఇటాలియన్ సినిమాలో కూడా నటించిన సోనాలి ఎమ్ ఎఫ్ హుసేన్ సినిమాలో కూడా నటిస్తోంది.

పెంట్లాం కొడుకు గందుకే ఇంటికి పోకముందే చాపల్ని, ఎంద్రకాయల్ని రెండువాల్లు జేసి ఓ వాలు పేగుల ముల్లెగట్టి ఇచ్చేటోడు. ఇంటికి పోయినంకయితే చిన్న పెండ్లాంతోటి లొల్లయితదని తెల్వకుంట ఇచ్చేది. మా తాతకు చిన్నపెండ్లాంతోటి ఎప్పుడు ఏదో ఓ కయ్యముండేది.

ఎందుకు కీచులాడుకునేదో తెల్వకపోయేడిది. చిర్రెత్తి తాత అప్పుడప్పుడు చిన్న పెండ్లాన్ని ఇయ్యర మయ్యర గొట్టేది.

మా ఊళ్లె హైస్కూలు లేకుండె. పక్కూల్లెకు వోయి చదువుకునేది. ఓసారి ఏమయిందంటే స్కూలు నుంచి యింటికి రాంగ తొవ్వంట పెసరుజేనుండె. పెసరుకాయ తినబుద్ధయింది. కాయ తెంపుకుంటున్నం. కావలోడు ఎక్కన్నుంచి జూసిండో కేకలేసుకుంట నా ఎంట వడ్డడు. గెదుమతుంటే ఇంగ జూసుకో మొసపోసుకుంట. పడుకుంట లేసుకుంట ఒకటే ఉరుకుడు.

పట్నంల చదువు కుంటున్నపుడు చిన్నప్పటి సంగతులు యాదికచ్చి గప్పుడు గదొరీతిగా సంబురం...దుఃఖం... ఇంక ఏదేదో అనిపించేది. నాయిన్న తమ్ముని్ని, నన్ను సైకిలు మీద కూకుండబెట్టుకొని మా ఊరి నుంచి కరీంనగర్‌కు తీసుకచ్చిండు. ఓ రూం కరాయకు తీసుకున్నడు. మాకు వంట జేసిపెట్టుకుంట కష్టపడి మాకు చదవు చెప్పించిండు. తన ఎవారం జూసుకుంటూనే మా కొఱకు బారిగోరైండు. మేం బాగా చదవుకొని పెద్ద కొలువులు జేయాలని ఆరాటపడ్డడు. ఆఫీసర్లు గావాలని కాయిష్ పడేటోడు. అతని కాయిష్‌కు తగ్గట్టు మేం గట్లనే పెద్ద పెద్ద నౌకర్లే జేత్తున్నం.

మా నాయిన్న సినిమాలు బగ్గ జూసేది. అమ్మ చచ్చిపోయినంక పొద్దువోక టైంపాస్ కొరకు...మనశ్శాంతి కోసం.. జూసెటోడు. సినిమా టికెటుకు పైసలు తక్కవుండి కొడుకులమయిన మా దగ్గర సుతం రెండు రూపాయలు అడుక్కున్నా మల్ల తెల్లారో మర్నాడో బాకి లెక్క వాపస్ ఇచ్చేటోడు.

“గీరెండు రూపాయలు సుత ఏందే ఇచ్చుడు అంటే..నేను ఒగలికి ఇచ్చేటోన్నే గనీ అడుక్కునేటోన్నిగాదు....! అని అనెటోడు. గదీ అతని నియ్యత్... ఆయనతరీకా....!

మా ఊరు మానేరు డ్యాముల మునిగి మా యింటికి, భూములకు గవర్నమెంటు పైసలిచ్చింది. గాపైసలు మేమేడ తెర్లు జేత్తమోనని మానాయిన్న నాకు, తమ్మునికి కరీంనగర్ టౌన్ల జాగాకొని ఇండ్లు గట్టించిండు. తన కొడుకులు టౌన్ల ఇండ్లు గట్టుకొని నవాబుల లెక్క ఉండాలని ఆయినె కోరిక.

చిన్నప్పుడు పొద్దున్నె ఉడిపి హోటల్ల మాకు ఎట్ల పూరి తినిపించేది.... ఎట్లు చదివించిందీ...నౌకర్లు చేయించిందీ... ఇండ్లు గట్టించిందీ...గవన్నీ యాదికచ్చి కండ్లల్ల నీళ్ళుతిరిగినయి. మా కోసం మా నాయిన్న తన జిందగీ తమామ్ దార వోసిండు. గసోంటోళ్ళకు ఏంజేస్తే ఋణం తీరుద్ది.

విధి లీలలు చిత్రంగ ఉంటయి. మా చదువులు అయిపోయి నౌకర్లు జేస్తు సంపాదిస్తున్న టైంకి ఇంగ నాయిన్న కష్టాలు తీరినయి. కూకుండి ఆరామ్‌గా తినే రోజులచ్చినయి. అని అనుకునే సమయానికి హఠాత్తుగా గుండె ఆగి చచ్చిపోయిండు. మాకు యాడలేని దుఃఖాన్ని మిగిల్చిండు. “నేను ఎవల్ది తిన.. ఎవల్లోటి చేయించుకోను...!” అని అప్పుడప్పుడనెటోడు. గట్లనే ఎవల్తోని ఊడిగం చేయించుకోకుండ పోయిండు. పుణ్యాత్ములు యాల్ల పొద్దుగాల వౌతరేమో!

నాయిన్న యాదికి రాని దినం లేదు. మనసంతా తల్లడం మల్లడం అయితంది. మాకు కష్టాలచ్చినపుడు...తగని సమస్య ఎదురైనపుడు గోడకు తల్గించిన ఫోటువ జూస్తే ఎక్కడ లేని ధైర్యం వచ్చేది. చిత్రంగ వాటినుంచి ఎట్లనో బయట పడేది. గదోమాయ లెక్కఅనిపించేది. రోజూ పొద్దుగాల డ్యూటీకి పోయేటప్పుడు నాయిన్నఫోటువకు దండం బెట్టి పోయేటోన్ని. గా ఫోటువనే గట్ల నడుసుకో...గిట్లజేయి... అని ఇషారా జేసినట్లు అనిపించేది.అతనిచల్లని చూపుల తోటి మా బతుకులు ఏ తకిలీబు లేకుండ గుస్తున్నయి.

నాయిన్నా! యాడున్నవ్! నీ యాదిల మనసంతా తాయిమాయి అయితంది

★